www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 7, ఆగస్టు 2025 | పేజీలు: 04



# మురిపిరాల గ్రామంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మురిపిరాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు
- కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి
- "బీసీలకు 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కాంగ్రెస్ లక్ష్యం": ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఆగస్టు 06:

**తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం** కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని గ్రామీణ అభివృద్ధి, సామాజిక న్యాయం, బీసీ వర్గాల ఎదుగుదల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల వారికి గౌరవంతో పాటు, న్యాయం జరుగుతుందని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, కాంగ్రెస్ పార్టీలో చేరే కొత్త నేతలకు అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం మురిపిరాల గ్రామానికి చెందిన 20 మంది యాదవ కులస్తులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ, ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మిగతా 2లో..



# అంగరంగ వైభవంగా బోనాల వేడుక

2లో..

- ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

# గువ్వల బాలరాజు చేసే తీరు నచ్చట్లేదు

- బీఆర్ఎస్ అధినేత మాట తూచా తప్పకుండా నెరవేర్చ
- రూ.100 కోట్లకు అమ్ముడుపోయే క్యారెక్టర్ నాది కాదు
- అచ్చంపేటలో పార్టీ కార్యకర్తలతో ముఖ్య సమావేశం
- నాతో కలిసి రండి.. కార్యకర్తలతో ముఖాముఖి చర్చ
- నన్ను చంపేందుకు పలుకుట్రలు?
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వెల్లడి



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 06:

గువ్వల బాలరాజు అంటే ముక్కుసూటి మనిషి పార్టీ నేతలు, కార్యకర్తల వైపు నిలబడే గడుసున్న వ్యక్తి అని అది బీఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి నచ్చట్లేదని గురువారం అచ్చంపేట పట్టణంలోని తన స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న నేతలు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మిగతా 2లో..





# ముదిపిరాలలో బిఆర్ఎస్‌కు భారీషాక్

(మొదటిపేజీ తరువాయి..)

బీఆర్ఎస్ పార్టీ నుంచి తమ గ్రామానికి ఎలాంటి అభివృద్ధి జరగకపోవడం, నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీనే తమ ఆశాజ్యోతి గా చూస్తున్నామని వారు ప్రకటించారు. మేము ఎన్నో సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి పని చేశాం. కానీ గ్రామ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తోందని విశ్వాసంతో పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం" అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని కొత్తగా చేరిన వారిని అభినందించారు. కాంగ్రెస్ అభివృద్ధి యాత్రలో భాగస్వాములైన వారికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామని పార్టీ నేతలు హామీ ఇచ్చారు.





## గువ్వల తీరు అధిష్టానానికి నచ్చట్లేదు

(మొదటిపేజీ తరువాయి..)

కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం మొదటి నుండి క్రియాశీల పాత్ర పోషిస్తూ రెండుసార్లు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గెలుపొందడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మాట తూచా తప్పకుండా నెరవేర్చడం జరిగిందన్నారు. అచ్చంపేటలో టిఆర్ఎస్ పార్టీని నా భుజస్కంధాల మీద మూసుకుంటూ నా ప్రాంత ప్రజలకు ఎప్పుడు సేవలందిస్తూ ముందుకెళ్తున్నప్పటికీ అది అధిష్టానానికి నచ్చక చెప్పకనే చెబుతూ నన్ను నీరుగారే ప్రయత్నం చేశారన్నారు. పలుమార్లు నాకు రోమర్స్ నుండి బెదిరింపు కాల్స్ వస్తుండడంతో అధిష్టానానికి చెప్పిన ఏమి పట్టించుకోనట్లుగా ఉండడం పట్ల నా దారి నేను ఎంచుకున్నానని తెలిపారు. నన్ను చంపేందుకు పలు కుట్రలు పొందుతున్న విషయాన్ని అధినేతకు పార్టీ పెద్దలకు తెలియవలసిన ఏం కాదు మౌనంగా ఉండండి అని తమకు ఏమి పట్టనట్టుగా ఉన్నారన్నారు. 2024 శాసనసభ ఎన్నికల నుండి నన్ను అధిష్టానం పట్టించుకోనట్లుగా వ్యవహరించడం జీవించుకోలేకపోయానన్నారు. వెల్దండ మండలం వద్ద నన్ను అరెస్టు చేసిన సందర్భంలో కొండారెడ్డిపల్లి రైతు సాయి రెడ్డి చనిపోయిన విషయంలో నా వైపు ఒక్కరు కూడా నిలబడకపోవడం బాధ కలిగించిందన్నారు. రూ. 100 కోట్ల కొనుగోలు చేసే విషయంలో జరిగిన విషయం నేను దైవంగా భావించే కెసిఆర్ ఆలోచన విధానం తోనే తన సూచనల మేరకే నా సొంత వాహనంలో కొంతమంది నేతలను తీసుకెళ్లన్నారు. ప్రస్తుతం అది కోర్టు పరిధిలో ఉండడం పట్ల చర్చించడం సరైన పద్ధతి కాదన్నారు. అదులుగా చేసుకున్న కొంతమంది నాకు వందలాది ఫోన్లు చేసి నన్ను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. మరి కొంతమంది కత్తితో నిన్ను చంపేస్తామని బెదిరించినప్పటికీ అట్టి విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టినట్లుగా వివరించడం నేను జీర్ణించుకోలేకపోయాను అన్నారు.

**కాంగ్రెస్, బిజెపి అధినేతలు నాకు ఫోన్ టచ్‌లో ఉన్నారు..**

నేను రాజీనామా లేక పత్రం ఇచ్చిన వెంటనే కాంగ్రెస్, బిజెపి పార్టీ పెద్దలు నన్ను పార్టీలోకి రావాలని ఫోన్లు చేయడం జరుగుతుందన్నారు. నా నిర్ణయం ప్రజల పక్షాన ఎవరైతే ఉంటారో ఆ పార్టీ వైపే ముగ్గు చూపే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కావాలనే నన్ను కొంతమంది కుట్రపూరితంగా కక్షకట్టుకుని ఓడించడం జరిగిందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో గువ్వల బాలరాజుకు పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. నా కార్యకర్తలకు ఏ చిన్న హామీ తలపెట్టిన వారి వెంటే ఉండి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా బోనాల వేడుక

- ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించిన
- నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)-ఆగస్టు 06:**

తొర్రూరు పట్టణంలో బుధవారం అంగరం గ వైభవంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు. ముత్యాలమ్మ తల్లికి బోనం నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సమర్పిం చారు. పట్టణంలోని కురగాల మార్కెట్ సెంటర్ నుండి అభిమానులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై సారీ (ఊరే గింపు) చేస్తూ, మహిళలతో కలిసి ర్యాలీగా ముత్యాలమ్మ గుడికి బయలుదేరారు. ఈ ఊరేగింపులో వాయిద్యాల మేళంతో, డోలు, తాశా మేళాలతో వాతావరణం సందడిగా మారింది. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో నృత్యాలు చేస్తూ, కళకళలాడేలా వేడుకలను మరింత భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. అనంతరం ఆమె మాట్లాడారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు వేప ఆకులు, పసుపు, కుంకుమ లతో అలంకరించిన కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లంతో పాటు అన్నం వండుతారు. మహిళలు ఈ కుండలను తలపై పెట్టుకుని ఆలయాల్లో అమ్మవారికి గాజులు, చీరలతో సహా బోనం సమర్పిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.







# బాలవికాస కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 06



బాలవికాస సంస్థ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ఇటలీ దేశానికి చెందిన ఫ్రాన్చస్క, అల్బెర్టాలు తెలిపారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో కొనసాగుతున్న సంస్థ కార్యక్రమాలను ఇటలీ దేశస్తులు సందర్శించి తెలుసుకున్నారు. మహిళా వ్యాపారవేత్త షాహీనా ను కలిసి కుట్టు శిక్షణ ద్వారా ఏ విధంగా ఉపాధి పొందుతుందో అడిగి తెలుసుకున్నారు. వితంతులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వికలాంగులకు బాలవికాస ఆధ్వర్యంలో అందుతున్న సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు గూర్చి తెలుసుకొని అభినందించారు. వారి 4 వారాల భారత్ పర్యటనలో చాలా మంచి పథకాలు తెలుసుకున్నామని, బాల వికాస ప్రజల జీవితాల్లో మార్పు కోసం పని చేయడం ఆదర్శప్రాయమని ఇటలీ వాసులు కొనియాడారు. వాళ్లు నేర్చుకున్న ఈ పాఠాలన్నింటిని వాళ్ళ దేశం లో కూడా చెప్పి సామాజిక అభివృద్ధి లో భాగం అవుతామని ఇటలీ దేశస్తులు తెలిపారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు ఇటలీ దేశస్తులకు భారత సాంప్రదాయ పద్ధతిలో దుస్తులు బహుకరించి, రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ అమూల్య, తొర్రూరు కోఆర్డినేటర్ రమ, ప్రతినిధులు శోభ, కిరణ్, షాహిన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామికి వెండి కవచం అందజేత

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బజారులో గల శ్రీ వీరాంజనేయ స్వామి స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువ చేసే వెండి కవచాన్ని దాతలు అందజేశారు. పాత బజార్ కు చెందిన సునంద వెంకటేశ్వర్లు దంపతులతోపాటు వారి కుమారులు భవాని రవిచంద్ర దంపతులు, హరి శంకర్ లు బుధవారం స్వామివారిని కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించుకుని అర్చకులు ప్రశాంత్ కు వెండి కవచం అందజేశారు. అనంతరం సర్వాంగ సుందరంగా తయారు చేయించిన వెండి కవచాన్ని అర్చకుడు ప్రశాంత్ శ్రీ విగ్రహానికి తొడిగి ప్రత్యేక పూజలు చేసి దాతలకు వేద ఆశీర్వచనం చేశారు.

# బోనమెత్తిన బొమ్మకల్లు

## - డప్పు చప్పుళ్ల మధ్య ముత్యాలమ్మకు మొక్కులు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 06



ఆడపడుచుల భక్తి శ్రద్ధలతో ఊరంతా పండుగ వాతావరణంగా మారింది. సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా బోనాల ఉత్సవం బొమ్మకల్లో అద్భుతంగా సాగింది.

పెద్దవంగర మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో బోనాల పండుగ బుధవారం వేడుకల మేళంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో ఇంటికో బోనంతో ఊరేగింపుగా వెళ్లి డప్పు చప్పుళ్ల శబ్దాల మధ్య ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ దేవతలకు బోనాలు సమర్పించారు.

ఆరాధనల అనంతరం గ్రామంలో రోగాలు దరిచేరకుండా చూడాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని, పంటలు బాగా పండాలని, పశు, పక్ష్యాదులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించారు.

ఈ సందర్భంగా గ్రామంలో పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు భక్తులను అలరించాయి. గ్రామస్తులందరూ పండుగలో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు పెద్దవంగర విద్యార్థులు

## - జిల్లా స్థాయిలో ప్రతిభ, రాష్ట్ర పోటీలకు ఎంపిక

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 06




పెద్దవంగర మండలానికి చెందిన జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ అథ్లెటిక్స్ ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని ఫిజికల్ డైరెక్టర్ కంచర్ల ప్రభాకర్ పేర్కొన్నారు.

జూలై 30న మహబూబాబాద్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థులు అపూర్వ ప్రతిభను ప్రదర్శించారు. వీరిలో దేశబోయిన తేజశ్రీ లాంగ్ జంప్ మరియు 60 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానాన్ని సాధించింది. కన్నె భరత్ కుమార్ కూడా లాంగ్ జంప్, 60 మీటర్ల పరుగు విభాగాల్లో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి క్రీడా నైపుణ్యాన్ని చాటాడు.

అలాగే అండర్-14 విభాగంలో కన్నె నందిని "కిడ్స్ జావెలిన్ త్రో"లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీల్లోకి అడుగుపెట్టింది.

ఈ విద్యార్థులంతా ఈ నెల 8న జనగామ జిల్లా మినీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో బుధారపు శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, "రాష్ట్ర స్థాయిలో కూడా అదే ఉత్సాహంతో పోటీ పడి, స్కూల్‌కు గౌరవం తీసుకురావాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు.

# జయశంకర్ జయంతి వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 06



తొర్రురు పట్టణంలో బుధవారం అన్నారం రోడ్డు లో ఉన్న జాతిపిత సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి 91వ జన్మదిన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై వారు మాట్లాడారు. ఆచార్య జయశంకర్ సార్ జీవితమంతా విద్యా రంగానికి, తెలంగాణ ప్రజల హక్కుల సాధనకే అంకితమయ్యారు. ఆయన కలలు కన్న తెలంగాణను గౌరవంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు. జయశంకర్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు కొత్త తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ తొర్రూర్ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు గారు రామిని శ్రీను కుర్ర శ్రీనివాస్ అంకుష్ ప్రదీప్ రెడ్డి వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటాపురంలో బోనాల పండుగ



తొర్రూర్ ఆగస్టు 6, (నేటి ఫోకస్ న్యూస్): తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయ రీతిలో జాతరను జరిపారు. మహిళలు, యువతీ యువకులు డప్పు చప్పులతో ఊరంతా సందడి చేశారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగుళ్ల లింగన్న గౌడ్ హాజరై భక్తులతో కలిసి ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఉత్సవాలు గ్రామీణుల ఐక్యతకు, సంస్కృతికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఉజ్వల కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

ఫోకస్ న్యూస్ (సంగారెడ్డి జిల్లా) ఆగస్ట్ 6



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్థానిక ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులకు సదాశివపేట పట్టణ ఎస్సై నాగేష్ మరియు వారి సిబ్బంది ఇటీవల కాలంలో పెరిగిన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎవరు కూడా మొబైల్ యాప్ లో లోన్స్ తీసుకోరాదు అని, అపరిచితి వ్యక్తులతో సోషల్ మీడియాలో ఎక్కువగా మాట్లాడరాదని, పరిచయము లేని నంబర్లతో వచ్చిన ఫేక్ కాల్స్ నమ్మరాదని, మార్కెట్లో లేని కంపెనీల పేర్లమీద నిర్వహించే జాబ్ మేళాలను నమ్మరాదని, ఏటీఎం పిన్ నంబర్లను ఎవరితో చెప్పరాదని, సైబర్ నేరాలకు సంబంధించి ఏ సమస్య వచ్చినా సందేహాలున్న టోల్ ఫ్రీ నెంబర్ (1930) కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్ రఘువర్ధన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్దంగా నిర్వహించాలి






**- ఆచారాలు, సంస్కృతి ప్రతిబింబించేలా ఆదివాసీ దినోత్సవం జరుపుకోవాలని....**

**- ఆదివాసీ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు...**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 6

గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులును ఆదేశించారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇంచార్జ్ పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత అధికారులు, చెంచు నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... 'గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాన్ని నిర్వహించాలని, గిరిజన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అధిక సంఖ్యలో చెంచులు ప్రజలు, ఉద్యోగులు సుమారు 1000 మందితో జరిగే ఈ సభకు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని భాగంగా ఆదివాసీ ప్రజల భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాలకు సూచించారు. ఇందులో ఆదివాసి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులను సన్మానించనున్నారు. అదేవిధంగా, ఆదివాసీ సంఘాల సమన్వయంతో ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజన ఆదివాసి చెంచుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగం తరపున చెంచుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు. చెంచుల పెంటలవారీగా సమస్యలను కలెక్టర్ దృష్టికి చెంచు నాయకులు తీసుకొచ్చారు. చెంచుగూడెం లో ఉన్న చెంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు .ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆదివాసి గిరిజన చెంచు సంఘాల నాయకులు గురువయ్య, శ్రీనివాసులు, పెద్దిరాజు, నాగరాజు, పద్మ, రాములు, వెంకటస్వామి, లింగస్వామి, హనుమయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి గులాబీ పార్టీ



**- అచ్చంపేటలో గులాబీ ముఖ్య నేతల, కార్యకర్తల సమావేశం**

**- తమ స్వలాభాల కోసం పార్టీని వేయడం జీర్ణించుకోలేకపోతున్నాం**

**- కెసిఆర్ అధినేత ఉన్నంతవరకు బీఆర్ఎస్ పార్టీ వైపే మేముంటాం**

**- సీనియర్ నాయకులు పోకల మనోహర్**

**- వందలాదిగా హాజరైన గులాబీ దళం**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 6:

పేదల పక్షపాతి గులాబీ పార్టీ నేనని సీనియర్ పార్టీ నాయకులు పోకల మనోహర్ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మనోహర్ మాట్లాడుతూ..... బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బాటలోనే మేమందరం నడుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దాదాపు ఈ సమావేశానికి వందలాది మంది ముఖ్య నేతలు,కార్యకర్తలు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే బాలరాజు పార్టీ నేతలకు కార్యకర్తలకు ఒక్క మాట చెప్పకుండా రాజీనామా పత్రాన్ని ఇవ్వడం మేము జీర్ణించుకోలేకపోతున్నామని ఈ సందర్భంగా వారు ఆవేదనతో వాపోయారు. తమ ఇష్టానుసారంగా పదవులు పొంది ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ఎవరు ఎక్కడ పోయినా అచ్చంపేట నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ దళం మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే ప్రయాణిస్తామని ముక్తకంఠంతో తెలిపారు. పేదల పక్షాన నిలబడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. అమ్మలాంటి పార్టీని వీడి వెళ్లడం నీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నీవు వెళ్తే నీ వెంబడి అందరూ వస్తారని ఎలా అనుకున్నావని ఆయన ప్రశ్నించారు. ఏది ఏమైనప్పటికీ అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రావడం ఖాయమని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అచ్చంపేటకు త్వరలోనే పార్టీ అధినేతలు కేటీఆర్, హరీష్ రావులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు. పార్టీ బలోపేతం అయ్యేందుకు బీఆర్ఎస్ పార్టీ కుటుంబం మరింత తీవ్రస్థాయిలో పనిచేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నరసింహ గౌడ్, తులసి రామ్ నాయక్, మాకం తిరుపతయ్య, రవీందర్ రెడ్డి, పర్వతాలు,పేర్మల చెన్నకేశవులు, కేటి తిరుపతయాలతో పాటు ముఖ్య నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తులకు ఆగస్టు 7 చివరి తేదీ

**రైతులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు సమర్పించాలి**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 06

రైతుల శ్రమను తగ్గించడంతో పాటు దిగుబడులు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో పెద్దవంగర మండలానికి సంబంధించి పలు వ్యవసాయ పరికరాలు మంజూరైనట్లు వ్యవసాయ అధికారి స్వామి నాయక్ వెల్లడించారు.

మండలానికి 9 రోటవేటర్లు, 23 పవర్ స్ప్రేయర్లు మంజూరయ్యాయని, వీటిపై రాయితీ కింద అందజేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల రైతులకు 50 శాతం, జనరల్ వర్గానికి చెందిన రైతులకు 40 శాతం, అలాగే మహిళా రైతులకు ప్రత్యేకంగా 50 శాతం సబ్సిడీ కల్పిస్తున్నట్లు వివరించారు.

ఈ పరికరాలను పొందదలచిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన పత్రాలు దరఖాస్తు ఫారం, పట్టాదార్ పాస్‌బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ లు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ట్రాక్టర్ ఆర్సీ పుస్తకం జిరాక్స్

ఈ పత్రాలతో కూడిన దరఖాస్తులను ఆగస్టు 7వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అందజేయాలని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# జయశంకర్ ఆశయాలను భావితరాలు మార్గంగా తీసుకోవాలి




**- బొమ్మకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం లీలా శోభారాణి**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 06

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆద్యుడైన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని, ఆయన త్యాగాలను మనం మరువరాదని జెడ్పీ ఉన్నత పాఠశాల బొమ్మకల్లు ప్రధానోపాధ్యాయురాలు లీలా శోభారాణి అన్నారు. బుధవారం పాఠశాలలో ఆచార్య జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి, విద్యార్థులు మౌనం పాటిస్తూ ఆయన స్ఫూర్తిదాయక జీవితాన్ని తలచుకున్నారు. అనంతరం విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడిన హెచ్ఎం లీలా శోభారాణి, "తెలంగాణ కోసం అహర్నిశలు ఉద్యమించిన జయశంకర్ గారు నిజమైన సిద్ధాంతకర్త. ఆయనకు జీవితం పొడవునా రాష్ట్ర హక్కులపై ఉన్న అంకితభావం ప్రతి విద్యార్థి హృదయంలో చిరస్థాయిగా నిలవాలి" అని పేర్కొన్నారు.

జయశంకర్ గారు బతికున్నపుడే తెలంగాణ సాధించలేకపోవడం సమాజానికి తీరని లోటుగా భావిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు ముఖ్యమైన అంశాలపై ఆయన ఉద్యమం ఎంతో శక్తివంతంగా సాగిందని, అవే అంశాలు రాష్ట్రాభివృద్ధికి ఆధారంగా నిలుస్తున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. సురేష్, జి. రమేష్ బాబు, ఎం. భాస్కర్, బి. ఎల్లగౌడ్, ముదుంబై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.